దాని ద్వారా లాభాన్ని పొందడానికి బదులు నష్టపోతే సుఖానికి బదులు సహించవలసి వస్తుంది ఎందుకంటే వస్తువుకి బదులు స్వయాన్ని కాల్చేసుకుంటున్నారు. గుణం యొక్క జ్ఞానం లేని కారణంగా సుఖానికి బదులు సహించాల్సి వస్తుంది అదేవిధంగా సమస్యలు లేదా పరిస్థితులు రావడానికి గల కారణం లేదా వాటి జ్ఞానం లేని కారణంగా ముందుకి వెళ్తున్నట్లు సుఖం యొక్క అనుభవం చేసుకోవడానికి బదులు సహనంగా అనుభవం చేసుకుంటున్నారు.

అందువలనే సహజ మార్గానికి బదులు సహన మార్గంగా అనుభవం చేసుకుంటున్నారు. ఇటువంటి పిల్లలు బాబాతో అంటే బాబా యొక్క జ్ఞానంతో లేదా జ్ఞానం యొక్క ధారణా మార్గంతో అసంతుష్టంగా ఉంటారు. మరియు స్వయంతో స్వయం కూడా అసంతుష్టంగా ఉంటారు మరియు సర్వుల సంబంద సంపర్కాలతో కూడా అసంతుష్టంగా ఉంటారు. దీని కారణంగా ప్రసన్నంగా అంటే సదా సంతోషంగా ఉండలేకపోతున్నారు. ఇప్పుడిప్పుడే సంతుష్టంగా అంటే ప్రసన్నచిత్తగా మరియు ఇప్పుడిప్పుడే అసంతుష్టంగా ఉంటారు. అందువలన సంగమయుగం యొక్క విశేష ఖజానా అయిన అతీంద్రియసుఖాన్ని అనుభవం చేసుకోలేకపోతున్నారు. కనుక ఈరోజు నుండి సదా సంతుష్టత మరియు ప్రసన్నత యొక్క విశేష వరదానం స్వయం కూడా తీస్కోండి మరియు ఇతరులకు కూడా ఇవ్వండి. ఈవిధంగా బాబా యొక్క లేదా మీ యొక్క ప్రశంస జరుగుతుంది. ప్రశంసకి శ్రేష్ట సాధనం - ప్రతి బ్రాహ్మణాత్మ యొక్క ప్రసన్నత. ఏ కార్యంలోనైనా సర్వుల ప్రసన్నత ఆధారంగానే ప్రశంస లభిస్తుంది. ఈ యజ్ఞం యొక్క అంతిమ ఆహుతి - సర్వ బ్రాహ్మణుల సదాకాలిక ప్రసన్నత. అప్పుడే ప్రత్యక్షత అంటే ప్రశంస యొక్క ధ్వని మారు మ్రోగుతుంది అంటే విజయం యొక్క జెండా ఎగురుతుంది. ఇప్పుడు ఏమి చేయాలో అర్ధమైందా? సదా ప్రసన్నంగా ఉండండి మరియు సదా సర్వులను ప్రసన్నం చేయండి. మంచిది.

**ఈవిధంగా సదా బాబా యొక్క అజ్ఞాకారులకు, సదా సంతుష్టంగా మరియు ప్రసన్నంగా ఉండేవారికి, సర్వులకు సదా ప్రసన్నత యొక్క వరదానాన్ని ఇచ్చే మహాదాని, వరదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సర్వ ఖజానాలకు తాళం చెవి - ఏక్‌నామిగా (ఒకే బాబా యొక్క పేరు) అవ్వటం .....1-12-78

భగవంతుడిని కూడా వశం చేసుకునే పిల్లలతో బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా సదా పిల్లల యొక్క అదృష్టాన్ని చూసి ఓహో అదృష్టం! ఓహో అదృష్టం! అని హర్షిస్తున్నారు. ఎంత శ్రేష్ట అదృష్టం అంటే ఆ స్నేహ సంబంధం బాబాని కూడా తమ స్నేహ సంబంధంతో నిరాకారుడిని కూడా సాకారంగా చేస్తుంది. మాటలకు అతీతమైన బాబాని కూడా మాటలలోకి తీసుకువస్తుంది. స్వయం భగవంతుడిని ఏ స్వరూపంలోకి కావాలంటే ఆ స్వరూపంలోకి తీసుకువచ్చే యజమానికి సేవాధారిగా చేస్తుంది. బాబా యొక్క సర్వ ఖజానాలకు అధికారిగా అయ్యే మరియు బాబాని కూడా స్వయానికి సమర్పణ చేసుకునే తాళం చెవి పిల్లల చేతిలో ఉంది. ఏ పిల్లల చేతిలో అయితే ఈ తాళంచెవి ఉంటుందో వారి కంటే శ్రేష్టమైన వారు ఇంకెవరైనా ఉంటారా? ఈ తాళం చెవిని సంభాళించే జ్ఞాన సాగరులుగా మరియు తెలివైన వారిగా


Created by Universal Document Converter

అయ్యారా!తాళం చెవి అయితే బాబా ఇచ్చేసారు దీని ద్వారా ఒక్క సెకనులో ఏది కావాలంటే అది పొందవచ్చు. ఎప్పుడైతే రచయిత మీకు సేవాధారి అయ్యారో అప్పుడు సర్వ రచనలు శ్రేష్ఠ ఆత్మలైన మీ ముందు సేవ కోసం బందీ అయ్యి ఉంటాయి. అసురీ రావణుడు తన విజ్ఞాన శక్తితో ప్రకృతి అంటే తత్వాలను ఈరోజు కూడా తన ఆధీనంలో ఉంచుకుంటున్నాడు మరి మీరు ఈశ్వరీయ సంతానం, మాస్టర్ రచయితలు, మాస్టర్ సర్వ శక్తి వంతుల ముందు ప్రకృతి లేదా పరిస్థితులు దాసి అవ్వలేవా? మీ శాంతి శక్తి గురించి మంచిగా తెలుసుకుంటున్నారా లేక చాలా శక్తులు లభించిన కారణంగా దాని యొక్క గొప్పతనాన్ని మర్చిపోతున్నారా? విజ్ఞాన శక్తి యొక్క అణుశక్తి గొప్ప కర్తవ్యాన్ని చేయగలుగుతున్నప్పుడు ఆత్మిక శక్తి మరియు పరమాత్మ శక్తి చేయలేదా? దాని అనుభవాన్ని ఇప్పుడు చాలా తక్కువగా మరియు అప్పుడప్పుడు చేసుకుంటున్నారు. పరమాత్మ శక్తిని మీదిగా చేసుకున్నారు, రూపాన్ని కూడా పరివర్తన చేయగలుగుతున్నారు అయితే ప్రకృతి మరియు పరిస్థితుల రూపాన్ని, గుణాలను పరివర్తన చేయలేకపోతున్నారా? తమోగుణిప్రకృతిని స్వయం యొక్క సతోగుణి స్థితి ద్వారా పరివర్తన చేయలేరా? స్వస్థితి ద్వారా పరిస్థితిపై విజయం పొందలేకపోతున్నారా? ఇలాంటి మాస్టర్ రచయితగా, శక్తిశాలిగా అయ్యారా? బాప్‌దాదా పిల్లల యొక్క శ్రేష్ఠ ప్రాప్తిని చూసి  ఒక్కొక్కరు ఎంత శ్రేష్ఠ ఆత్మ అంటే ఒక్కొక్క బిడ్డ చాలా అద్భుతాలు చేయగలడు అని సంతోషిస్తున్నారు అంటే ఇంతమంది ఇంకెంత చేస్తారు? చాలా గొప్ప తాళంచెవి అయితే  లభించింది కానీ ఉపయోగించుకునేవారు ఉపయోగించటం లేదు. అందరికీ తాళం చెవి లభించిందా లేక కొంతమందికే లభించిందా! క్రొత్తవారు, పాతవారు, పెద్దవారు, చిన్నవారు అందరూ అధికారులే! ఈరోజుల్లో ఎవరినైనా పెద్దవారిని పిలిస్తే వారికి స్వాగతం చెప్పినప్పుడు, ప్రోగ్రామ్ చేస్తున్నప్పుడు  మొత్తం పట్టణం యొక్క తాళం చెవి ఇస్తారు కదా! అలాగే బాప్‌దాదా పిల్లలకు ప్రోగ్రామ్ చేస్తూ స్వయం యొక్క మరియు ఖజానాల యొక్క తాళం చెవి రాగానే ఇస్తున్నారు. ఇది గారడీ తాళంచెవి. దీని ద్వారా ఏ శక్తిని ఆహ్వానిస్తే ఆ శక్తి స్వరూపంలోకి వచ్చేస్తుంది. ఈ గారడీ తాళం చెవి ద్వారా ఒక్క సెకనులో ఏ లోకానికి కావాలంటే ఆ లోకానికి వెళ్ళగలరు. ఏ కాలాన్ని తెలుసుకోవాలంటే ఆ కాలాన్ని తెలుసుకునే ఆత్మిక జ్యోతిష్యులుగా కాగలరు. సంకల్ప శక్తిని ఏ వేగంతో, ఏ మార్గంలోకి తీసుకువెళ్ళాలో ఆవిధంగా తీసుకువెళ్ళే విధంగా సంకల్ప శక్తిపై అధికారం వస్తుంది. ఇటువంటి తాళం చెవి ఎందుకు ఉపయోగించటం లేదు? దాని గొప్పతనాన్ని తెలుసుకోలేదా? దాచి పెట్టుకునే సంస్కారం బయటికి వస్తుందా! సమయానికి ఉపయోగపడుతుంది అని మంచి వస్తువుని దాచి పెట్టుకుంటారు కదా! కానీ మీరు ఈ తాళం చెవిని ప్రతి సమయం కార్యంలో ఉపయోగించండి. తాళంచెవిని ఉపయోగించుకోండి మరియు ఖజానాలను పొందండి. దీనిలో పొదుపు చేయకండి కానీ (ఏక్‌నామి)ఒకే పేరుని ప్రసిద్ధి చేసేవారిగా అవ్వండి. ఏక్‌నామిగా అవ్వటమే తాళం చెవిని ఉపయోగించే పద్ధతి. కానీ ఇది రావటం లేదా? ఈరోజుల్లో తాళంచెవిని వెంట ఉంచుకోవటం ఫ్యాషన్ కదా! కానుకగా కూడా తాళాల గుత్తిని (కీ చైన్) ఇస్తారు కదా! కానీ దీనిని సంభాళించుకోవటం కష్టం అవుతుందా? ఏదైనా పని చేసేటప్పుడు ఏ శక్తిని కావాలంటే ఆ శక్తిని ఈ తాళం చెవి ద్వారా ఆహ్వానించండి. అప్పుడు ప్రతి శక్తి మాస్టర్ రచయితలు అయిన మీకు సేవాధారిగా అయ్యి సేవ చేస్తాయి. ఆహ్వానించటం లేదు కానీ కర్మ యొక్క అలజడిలోకి వచ్చి  ఆహ్వానానికి బదులు రాకపోకల యొక్క చక్రంలోకి వచ్చేస్తున్నారు. మంచి, చెడు, సఫలత, అసఫలత అనే రాకపోకల చక్రంలోకి వచ్చేస్తున్నారు.

Created by Universal Document Converter

ఆహ్వానం చేయండి అంటే యజమానిగా అయ్యి ఆజ్ఞ ఇవ్వండి. ఈ సర్వ శక్తులు మీకు భుజాల వంటివి. మీ భుజాలు మీ ఆజ్ఞ లేకుండా ఏమైనా చేస్తాయా? కార్యం సఫలం చేయాలి అని సహనశక్తిని ఆజ్ఞాపించండి అప్పుడు సదా సఫలత వచ్చే ఉంటుంది చూడండి కానీ ఆజ్ఞ చేయటం లేదు ఏం చేస్తున్నారో తెలుసా? ఆజ్ఞ చేయటానికి బదులు భయపడుతున్నారు. ఎలా సహించగలం? ఎలా ఎదుర్కోగలం? చేయగలమా లేదా? ఇలా భయపడి ఆజ్ఞ ఇవ్వటంలేదు. ఇప్పుడు ఏం చేస్తారు? భయపడతారా లేదా ఆజ్ఞాపిస్తారా? మహాకాలుడు యొక్క పిల్లలే భయపడితే ఇక ఎవరు నిర్భయంగా ఉంటారు? ప్రతి విషయంలో నిర్భయంగా అవ్వండి. సోమరితనం, నిర్లక్ష్యంలో నిర్భయంగా అవ్వవద్దు. మాయాజీత్‌లుగా అవ్వటంలో నిర్భయంగా అవ్వండి. గారడీ యొక్క తాళం చెవి గురించి విన్నారు కదా? కానుకను సంభాళించుకోవటం నేర్చుకోండి మరియు సదా కార్యంలో ఉపయోగించండి.

**ఈవిధమైన శ్రేష్ఠ అదృష్టవంతులకు, ఆత్మిక శక్తి స్వరూపాలకు, మాస్టర్ రచయితలకు, ప్రకృతి మరియు పరిస్థితుల యొక్క అధికారం పై విజయం పొందే సదా విజయీ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పాపం మరియు పుణ్యం యొక్క గుహ్యగతి ..... 3-12-78

పాపం మరియు పుణ్యం యొక్క గుహ్యగతిని చెప్పే మహాకాలుడు
అయిన శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరికి విశేషంగా అభ్యాసం యొక్క స్మృతి ఇప్పిస్తున్నారు- ఒక సెకనులో ఈ ధ్వని ప్రపంచానికి అతీతంగా ధ్వనికి అతీతమైన ప్రపంచం యొక్క నివాసిగా కాగలుగుతున్నారా? ఎంతెంతగా మాటలలోకి వచ్చే అభ్యాసం, వినే అభ్యాసం ఉందో అంతంతగా మాటలకు అతీతంగా ఉండే స్థితిలో స్థితులై సర్వ ప్రాప్తులను పొందే అభ్యాసం ఉందా? ఎలా అయితే మాటలలోకి రావటం ద్వారా రమణీయతను, సుఖాన్ని అనుభవం చేసుకుంటున్నారో అలాగే మాటలకు అతీతంగా వెళ్ళటం ద్వారా వచ్చే అవినాశి, సుఖ స్వరూప రమణీయ స్థితిని అనుభవం చేసుకుంటున్నారా? శాంతితో పాటు అతి శాంతి మరియు అతి మరణీయత అనుభవం అవుతుందా! స్మృతి అనే స్విచ్ వేయగానే అటువంటి స్థితిలో స్థితులైపోవాలి. ఇలా ఆత్మిక లిఫ్ట్ అనే బహుమతి లభించిందా? సదా తయారుగా ఉన్నారా! సెకను యొక్క సైగతో ఏకీరస స్థితిలో స్థితులైపోండి. ఇటువంటి ఆత్మిక సేన తయారుగా ఉందా? లేదా స్థితులవ్వటంలోనే సమయం వెళ్ళిపోతుందా! ఇప్పుడు ఈ సత్యమైన అభ్యాసం అనేక అయదార్ధ అభ్యాసాల ముందు ప్రత్యక్షం అయ్యే సమయం రానున్నది. మీ అభ్యాసం అయదార్ధమైనది అని మనం చెప్పాల్సిన అవసరం ఉండదు కానీ యథార్ధ అభ్యాసం యొక్క వాతావరణం, వాయుమండలం ద్వారా స్వయానికి స్వయమే ఋజువు అయిపోతుంది. అటువంటి సంఘటన తయారుగా ఉందా? ఒక్క సెకనులో బాబా ద్వారా లభించిన సైగ ద్వారా ఏకీరసస్థితిలో స్థితులైపోవాలి. ఇటువంటి ఆత్మిక సేన తయారుగా ఉన్నారా? సమయానుసారం ఇప్పుడు అనేక మంది ప్రజలు పరిశీలించటానికి వస్తారు. బ్రాహ్మణులమైన మేమంతా ఒకరి స్మృతిలోనే ఏకీరస స్థితిలో స్థితులు అవుతాం అని సంఘటిత



Created by Universal Document Converter